ఘనంగా వినాయక చవితి వేడుకలు

రామగిరి(నల్లగొండ): మత సామరస్యానికి నల్లగొండ ప్రతీక అని రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని వివిధ కాలనీల్లో వినాయక మండపాలను ఆదివారం ఆయన సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖః సంతోషాలు ఆయురారోగ్యాలతో, రైతులు పాడి పంటలతో సంతోషంగా ఉండాలని వినాయకుడి ఆశీస్సులు ఉండాలని పూజలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కర్నాటి విజయ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు వేణుగోపాల్‌రెడ్డి, నవీన్‌గౌడ్, శ్రీనివాస్, ఫర్హత్ ఫర్హానా ఇబ్రహీం, మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డుపల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సుఖ సంతోషాలతో వినాయక ఉత్సవాలు జరుపుకోవాలి

జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి కోరారు. వినాయక చవితి సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని రామగిరి రామాలయం వద్ద వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లో ఏ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఆర్డీఓ రవి, డీఎస్పీ శివరాంరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

వినాయకుడి వద్ద చిన్నారుల పూజలు

నల్లగొండలోని ధాత్రి నగర్ కాలనీకి చెందిన చిన్నారులు మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణ పట్ల తమకున్న ప్రేమను చూపించారు. కాలనీ పెద్దల సహకారంతో విగ్రహానికి కావలసిన డబ్బులు సేకరించి వినాయకుడి పట్ల తమకున్న భక్తి భావాన్ని చాటారు.

హౌసింగ్ బోర్డు కాలనీలో మంత్రి పూజలు

నల్లగొండ: పట్టణంలోని 30 వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి ఆదివారం సందర్శించి పూజలు నిర్వహించారు. కౌన్సిలర్ మారగోని నవీన్‌గౌడ్, రాపోలు దత్త గణేశ్, రామకృష్ణ, నితిన్‌రెడ్డి, చింటూ, సంతోష్, లక్ష్మారెడ్డి, భూపాల్ రెడ్డి, రచ్చ ఉపేందర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండలోని అలకాపురి కాలనీలో ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి


నల్లగొండ పట్టణంలోని రామాలయం మండపంలో చీరలు పంపిణీ చేస్తున్న వంగాల అనిల్‌రెడ్డి దంపతులు


చండూరు : వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ


నకిరేకల్ : పన్నాలగూడెంలో వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం


కేతేపల్లిలో

కనకదుర్గకాలనీలో..

నల్లగొండ రూరల్: వినాయక చవితి సందర్భంగా ఆదివారం పట్టణంలోని కనకదుర్గ కాలనీలో వినాయకుడి మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

తిప్పర్తి : వినాయక చవితి వేడుకలను శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. తిప్పర్తి ఎస్‌ఐ డి.రాజు మండల కేంద్రంలోని వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలవ్యాప్తంగా 230 విగ్రహాలు ఏర్పాటు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.


నల్లగొండ పట్టణంలో..

నకిరేకల్ : వినాయక చవితి వేడుకలను నకిరేకల్‌లో ఘనంగా జరుపుకున్నారు. పన్నాలగూడెంలో ఎమ్మెల్యే వేముల వీరేశం–పుష్ప దంపతులు గణపతి పూజలో పాల్గొన్నారు.

కేతేపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వినాయకుడికి ఇష్టమైన ఉండ్రాళ్లను నైవేద్యంగా పెట్టి భక్తిశ్రద్ధలతో కొలిచారు.

శాలిగౌరారం: వినాయక చవితి వేడుకలు శాలిగౌరారం మండలంలో శనివారం ఘనంగా జరిగాయి. మండల వ్యాప్తంగా 110 వినాయక విగ్రహాలను భక్తులు ఏర్పాటు చేశారు.


మంత్రి కోమటిరెడ్డిని సత్కరిస్తున్న కౌన్సిలర్ మాదగోని నవీన్‌కుమార్‌గౌడ్

మునుగోడు: వినాయక చవితి వేడుకలు మండలంలో ఘనంగా జరుపుకుంటున్నారు. మునుగోడు మండలంలోని 26 గ్రామాల్లో 147 విగ్రహాలను నెలకొల్పి పూజలు నిర్వహిస్తున్నారు.

మర్రిగూడ : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శనివారం వినాయక చవితి సందర్భంగా వాడవాడలో గణనాథులు కొలువుదీరారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.


మునుగోడు: రాజీవ్‌నగర్ కాలనీలో..


నల్లగొండలోని ధాత్రి నగర్‌లో పూజలో పాల్గొన్న చిన్నారులు


నల్లగొండలో పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


తిప్పర్తి : పూజలు చేస్తున్న ఎస్‌ఐ రాజు


నల్లగొండలోని విద్యానగర్ పార్కులో..


శాలిగౌరారం : పూజలు చేస్తున్న భక్తులు


నల్లగొండ పట్టణంలోని కనకదుర్గ కాలనీలో..


నల్లగొండ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో..


నల్లగొండ పట్టణంలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో..


నల్లగొండ పట్టణంలో..

క్లుప్తంగా

ఎమ్మెల్యేకు వినతి


వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

చిట్యాల: తమ వేతనాలు పెంచాలని కోరుతూ చిట్యాల మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు నారబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న పదకొండు మందికి ఇటీవల వేతనాలు పెంచారని, మరో యాభై మూడు మందికి వేతనాలు పెంచలేదని ఎమ్మెల్యేకు వివరించారు. మున్సిపల్ కార్మికులు బాకి అండాలు, మేడి శోభ, జ్యోతి, కవిత, యమున, అలివేలు, అండాలు, వరలక్ష్మీ, ధనలక్ష్మీ, మల్లేష్, శంకర్, లింగస్వామి, దుర్గేష్, సైదులు, ముత్తయ్య, నర్సింహ పాల్గొన్నారు.

మైక్‌సెట్ అందజేత

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయక మండపానికి ఇదే గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు రాపోలు గోపీనాథ్ రూ.31 వేల విలువ గల మైక్‌సెట్, సౌండ్ బాక్స్‌లను ఉత్సవ కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొద్దు మల్లేష్, బీజేపీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు మొద్దు రమేష్, కుర్మతి అబ్బయ్య, మొద్దు గాలయ్య, ఖమ్మం చంద్రయ్య, దుబ్బాక ముత్తయ్య, కుర్మతి రవి, ఖమ్మం నరేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మోదుగు జనార్దన్‌రెడ్డికి నివాళి

రామగిరి(నల్లగొండ): పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం రిటైర్డ్ జూనియర్ లెక్చరర్ మోదుగు జనార్దన్‌రెడ్డి సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొని మోదుగు జనార్దన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐపీఎస్ అధికారి మహేష్ భగవత్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, కుటుంబ సభ్యులు మోదుగు కృష్ణచందర్‌రెడ్డి, జ్యోతి, బీరవోలు మాధవి, గురువారెడ్డి, పాదూరి మహేందర్ రెడ్డి, ప్రసన్న, శకుంతల పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్‌గా షాహిన్ షేక్

నల్లగొండ రూరల్: నల్లగొండ పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ షాహిన్ షేక్ రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆమె మంత్రి పొన్నం ప్రభాకర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బుర్ర వెంకటేశం, ఎమ్మెల్సీలు నర్సిరెడ్డి, కోదండరాం చేతులమీదుగా హైదరాబాద్‌లో అవార్డు అందుకున్నారు.

సుధీర్‌బాబుకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

చండూరు : తెలంగాణ పద్య సారస్వత పీఠం రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని చండూరుకు చెందిన మద్దోజు వేంకటసుధీర్ బాబు ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో అందుకున్నారు. సుధీర్‌బాబు చండూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. 22 సంవత్సరాలుగా సుధీర్‌బాబు తెలుగు ఉపాధ్యాయుడిగా సేవలు అందిస్తున్నారు. జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, ఐఏఎస్.ఈ గురుకులం ఫౌండర్ ఆకెళ్ల రాఘవేంద్ర చేతుల మీదుగా సుధీర్‌బాబు పురస్కారం అందుకున్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ ఇనుప స్తంభాలను తొలగించి నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్ గౌడ్ ఇటీవల నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని కోరారు. దీంతో ఎమ్మెల్యే ఆ గ్రామానికి పన్నెండు విద్యుత్ సిమెంటు స్తంభాలను మంజూరు చేశారు. ఆ విద్యుత్ స్తంభాలను ఆదివారం ఆ గ్రామంలో విద్యుత్ సిబ్బంది ఏర్పాటు చేశారు. మాజీ ఎంపీటీసీ బండ కిష్టయ్య, బండల అంజయ్య, దోర్నాల రామచంద్రం, గోపగోని నర్సింహ, చెరుకు స్వామి, నమ్ముల కృష్ణ, రామలింగం, బుస్సు మధు, బాలరాజు, బాబు, బుస్సు శ్రీనివాస్, ప్రవీణ్, ప్రభాకర్, బడే రవి పాల్గొన్నారు.

వీధి కుక్కలను నివారించాలి

చండూరు : మున్సిపాలిటీలో వీధి కుక్కల నివారణ చర్యలను తక్షణమే చేపట్టాలని బీజేపీ చండూరు మున్సిపల్ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ మున్సిపాలిటీ అధికారులను కోరారు. చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేటలో శనివారం వీధి కుక్కలు స్వైర విహారం చేసి ఐదుగురిపై దాడి చేసి గాయపరిచాయి. బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించి పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నరసింహ, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, శ్రీధర్, ఆంజనేయులు, సామ వెంకట్‌రెడ్డి, ఇరిగి కుమార్, నాగార్జున, భూతరాజు స్వామి, శంకర్, రామశెట్టి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కూలిన ఇళ్ల పరిశీలన

తిప్పర్తి : వర్షాలకు తిప్పర్తి మండలంలోని సర్వారం గ్రామంలో దెబ్బతిన్న ఇళ్లను ఆదివారం నల్లగొండ ఆర్డీఓ రవి పరిశీలించారు. గ్రామంలో మర్రి లింగయ్య రేకుల ఇల్లు పాక్షికంగా కూలడంతో పరిశీలించారు. మండలంలో ఇంకా ఎక్కడైనా ఇళ్లు కూలినా, ఆస్తి, పంట నష్టం జరిగినా వెంటనే పరిశీలించి నష్టం అంచనా వేసి నివేదిక పంపించాలని తహసీల్దార్ స్వప్నను ఆదేశించారు. ఆయన వెంట ఎంపీఓ జానయ్య, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

వృద్ధులకు పండ్ల పంపిణీ

శాలిగౌరారం: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

కట్టంగూర్ : విద్యుదాఘతంతో గేదె మృతి చెందిన సంఘటన అయిటిపాముల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కే.రామాచారి తన గేదెను మేత మేపేందుకు వెళుతుండగా గ్రామ శివారులో హైవే పక్కనే టీ స్టాల్ కోసం ఏర్పాటు చేసిన డబ్బాకు గేదె తాకి విద్యుదాఘాతానికి గురైన అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.80వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు.

శాలిగౌరారం మండలంలో 12.8 మిల్లీమీటర్ల వర్షం

శాలిగౌరారం: మండల కేంద్రంలో ఆదివారం 12.8 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వరి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పలు గ్రామాల్లో కంకి దశలో ఉన్న వరిచేలు నేలవాలాయి. పత్తిచేలల్లో వరద నీరు నిల్వ ఉండడంతో పత్తిచేలు జాలు పట్టాయి.

పంట చేలల్లో నిలిచిన నీరు

మర్రిగూడ : రెండు రోజులుగా మండల వ్యాప్తంగా వర్షం కురుస్తుండడంతో వరి, పత్తి చేలలో వర్షపు నీరు చేరింది. పంటలకు తెగులు సోకకుండా వ్యవసాయాధికారులు సూచనలు చేయడంతోపాటు వర్షం కారణంగా దెబ్బతిన్న పంటలను సర్వే చేసి నష్టం పరిహారం అందేలా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

కాంగ్రెస్ నాయకుడు మృతి

మునుగోడు: మండలంలోని సింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్టుముళ్ల నారాయణరెడ్డి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. నారాయణరెడ్డి మృతదేహాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట పోగుల ప్రకాష్, రమేష్, చెన్నారెడ్డి, గుంటుక కృష్ణయ్య, యాదయ్య తదితరులు ఉన్నారు.

ఫిజియోథెరపీ దినోత్సవం

రామగిరి (నల్లగొండ): ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా ఫిజియోథెరపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎన్జీ కాలేజీలో ఉచిత క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఏసీహెచ్.పుల్లారావు, అసోసియేషన్ ప్రెసిడెంట్ సీహెచ్.సైదయ్య, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ నరహరి, డాక్టర్ రమేష్, డాక్టర్ వంశీవర్ధన్, సత్యవాణి, ప్రవీణ్, యాదయ్య, శ్రీవాణి, విజయరామకృష్ణ, ప్రఖ్యాత్, అనూష, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు చేయూత


నల్లగొండ పట్టణం నుంచి సరుకుల వాహనాన్ని ప్రారంభిస్తున్న సీఐ డానియేల్

రామగిరి(నల్లగొండ): ఖమ్మం జిల్లా వరద బాధితుల సహాయార్థం నల్లగొండ సేవా భారతి వారి ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో దాతల నుంచి బియ్యం, చింతపండు, కందిపప్పు, మంచినూనె సేకరించారు. సేవా భారతి వాహనంలో ఆదివారం వరద బాధిత కుటుంబాలకు వాహనంలో ఆ సామగ్రిని తరలించారు. నల్లగొండ టూ టౌన్ సీఐ డానియల్ జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు శ్రీరమాద సుజాతరెడ్డి, మోర ప్రదీప్, భీమనపల్లి శ్రీకాంత్, సేవా భారతి టోలి సభ్యులు, అన్నపూర్ణ సేవా సమితి అధ్యక్షుడు రాజు, గణేశ్, రవితేజ , సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : ఖమ్మం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గృహ కాలనీ వరద బాధితులకు నకిరేకల్‌లోని లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు అండగా నిలిచారు. ఫౌండేషన్ ప్రతినిధి బ్రహ్మదేవర నరేష్ ఆధ్వర్యంలో ఆదివారం 500 మందికి భోజనం, చీరలు, పిల్లలకు బిస్కెట్లు అందించారు.

విద్యార్థికి డెంగీ

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ మండల కేంద్రంలో ఓ విద్యార్థికి డెంగీ పాజిటివ్ రావడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వారం రోజులుగా జ్వరం వస్తుండడంతో కుటుంబ సభ్యులు స్థానికంగా పరీక్షలు చేయించగా తగ్గలేదు. అనంతరం హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో పరీక్షలు చేయించగా డెంగీ నిర్ధారణ అయ్యింది.

బెల్టు దుకాణాల నిర్మూలనకు సహకరించాలి

మునుగోడు: గ్రామాల్లో బెల్టు దుకాణాలను నిర్మూలించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు కోరారు. ఆదివారం గుండ్లోరిగూడెం, దుబ్బకాల్వ, పులిపలుపుల, జమస్థాన్‌పల్లి గ్రామాల్లో గ్రామస్తులతో సమావేశాలు ఏర్పాటు చేసి మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, మాజీ ఎంపీపీ పోలగోని సత్యం గౌడ్, మాజీ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్, పాలకూరి యాదయ్య గౌడ్, జంగిలి నాగరాజు, వెంకన్న పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ


ఊశయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం: మండల కేంద్రంలోని మార్కెట్ కాలనీలో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నిమ్మల ఊశయ్య దశదిన కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పాల్గొని ఊశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తుడిమిడి గ్రామంలో బండారు సత్యనారాయణ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అదేవిధంగా వల్లాల గ్రామానికి చెందిన గజ్జి సైదులుకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని అలకాపురి కాలనీలో రివర్ నిమ్స్ ఆస్పత్రి సహకారంతో ఆదివారం కాలనీ పార్కులో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వైద్యశిబిరాన్ని సందర్శించి నిర్వాహకులను అభినందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కాలనీలో రోడ్లు, డ్రెయినేజీ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఫర్హత్ ఫర్హానా ఇబ్రహీం, మాజీ కౌన్సిలర్ సలీం, గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రదీప్‌కుమార్, శివ, వెంకటపతి, అద్దంకి వెంకటేశ్వర్లు, బొజ్జ సైదులు, జీవన్, కాలనీ అధ్యక్షుడు కోటిరెడ్డి, డాక్టర్లు పాల్వాయి వెంకట్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, నవీన్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

అనాథ చిన్నారులకు చేయూత

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ మండలం వెలమకన్నె గ్రామానికి చెందిన ఇసుక లారీ డ్రైవర్ కొంక రమేష్ (46) ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. గత సంవత్సరం అతడి భార్య కూడా మృతి చెందింది. దీంతో వారి ఇద్దరు పిల్లలు అనాథలయ్యారు. స్పందించిన హైదరాబాద్ ఆటోనగర్ ఇసుక లారీ యజమానుల సంఘం సభ్యులు అనాథ చిన్నారులను ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. తెలంగాణ రాష్ట్ర లారీ యజమానుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బూడిద నందారెడ్డి 10,000, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద రాంరెడ్డి రూ.5000, ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం సభ్యులు అందజేసిన లక్షా పదకొండు వేల రూపాయలను సంఘం అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్ బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చలమల్ల వెంకటరెడ్డ, లగ్గోని అంజయ్యగౌడ్, కొండె శ్రీశైలం కురుమ, ఆకుల శ్రీనివాస్, దేవనబోయిన మహేష్‌యాదవ్, బొత్క శేఖర్‌యాదవ్, కొసనం శేఖర్‌రెడ్డి, కొత్త లింగస్వామియాదవ్, రావుల శేఖర్, పెట్టుగాళ్ల లింగస్వామి, ఇసుక లారీ యజమానుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుడు యానాల లింగారెడ్డి మృతి


లింగారెడ్డి పాడె మోస్తున్న ఎమ్మెల్యే వీరేశం


లింగారెడ్డి(ఫైల్)

నకిరేకల్ : పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు యానాల లింగారెడ్డి(56) ఆదివారం ఉదయం పాముకాటుకు గురయ్యారు. ఆపై వెంటనే గుండెపోటు రావడంతో ప్రాణాలు కోల్పోయారు. నకిరేకల్‌లోని మార్కెట్ రోడ్డులో నివాసం ఉంటున్న యానాల లింగారెడ్డి రోజువారి మాదిరిగా తన స్వగ్రామం నెల్లిబండ శివారులో వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన లింగారెడ్డిని విష సర్పం కాటు వేసింది. లింగారెడ్డిని వెంటనే పక్కనే అతడి సోదరుడు నకిరేకల్‌లోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. మార్గమధ్యలో లింగారెడ్డికి పల్స్ పడిపోయి గుండెపోటు రావడంతో మృతిచెందారని వైద్యులు ధ్రువీకరించారు. లింగారెడ్డి టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పని చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసి జైలుకు కూడా వెళ్లివచ్చారు. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరడంతో ఆయనతోపాటు కాంగ్రెస్‌లో చేరి క్రియాశీలకంగా పని చేస్తున్నారు. లింగారెడ్డికి ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు. లింగారెడ్డి మృతదేహాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, డాక్టర్ చెరుకు సుధాకర్, దైద రవీందర్, చామల శ్రీనివాస్, పూజర్ల శంభయ్య, కందాల పాపిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఉమారాణి కృష్ణమూర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీఓ రవి

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని వల్లభరావు చెరువు వద్ద గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను ఆర్డీఓ రవి, గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కర్నాటి విజయ్‌కుమార్‌తో కలిసి ఆదివారం పరిశీలించారు. చెరువులో నీటి లెవల్, విద్యుత్ లైట్లు, వైద్యశిబిరం, భారీ క్రేన్ల ఏర్పాట్లను పరిశీలించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

చిట్యాల: పట్టణానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వీరికి చిట్యాల పట్టణ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. సన్మానం పొందిన వారిలో ఉపాధ్యాయులు రేగులగడ్డ నర్సింహగౌడ్, కాసుల ఆంజనేయులుగౌడ్, పంతంగి కరుణాకర్‌గౌడ్, చిట్యాల శ్రీకనకదుర్గా ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులుగౌడ్ ఉన్నారు. కార్యక్రమంలో పెద్ద గౌడ్ మేకల శివాగౌడ్ , సంఘం అధ్యక్షుడు మారగోని రమేష్‌గౌడ్, ఉయ్యాల మల్లేష్‌గౌడ్, మేకల సురేష్‌గౌడ్, పల్లె వెంకన్నగౌడ్, యూత్ అధ్యక్షుడు మారగోని శ్రవణ్‌గౌడ్, మహేష్‌గౌడ్, పుల్లెంల శ్రీకాంత్‌గౌడ్, నాతి శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.